
అరుణాచలం స్టూడియోస్

మంగళ సూత్రం

నిర్మాత. దర్శకుడు
ఎ.కె. వేలన్



నటీనటులు

యన్. టి. రామారావు, దేవిక, రమణారెడ్డి,
పద్మనాభం, రమణమూర్తి, పెరుమాళ్ళు,
గీతాంజలి, వాసంతి, హేమలత,
సుశీల, నిర్మల.

★

మాటలు :
యస్. ఆర్. పినిశెట్టి

పాటలు :
కొసరాజు, శ్రీశ్రీ, దాశరధి.

సంగీతం :
టి. చలపతిరావు

నేపథ్యగాయకులు :
పి. బి. శ్రీనివాస్, సుశీల, జానకి, జయదేవ్, జిక్కి.

★ ★ ★

నిర్మాత—దర్శకుడు :
ఎ. కె. వేలన్

స్టూడియో :
అరుణాచలం

★ మంగళ సూత్రం ★

★ కథ ★

విధి బలీయమనేది అందరకూ తెలుసు_తెలియనిది పట్టణంలోని ప్రముఖ లాయరు జోగారావుకూ_ఆయన అర్ధాంగి పార్వతమ్మకూనని చెప్పాలి! లేకుంటే కంటిముందు తిరుగుతూన్న మేనకోడలు కమల డాక్టరు చదువుతోందనే సాకుతో పెద్దకొడుకు రాజుకు పల్లెటూరిపిల్లనే పెళ్ళి చెయ్యాలని పట్టుపట్టదు. ఆ పట్టుకు విడుపులేదని తెల్సిన జోగారావు భార్యమాటను ఎదురుచెప్పలేక కాదనలేక పోయాడు.

తండ్రీ కోరికపై_తమ పొలాలు చూడడానికి వెళ్ళిన రాజుకు ఓ శాంత కనిపించింది. తొలిచూపులోనే వాళ్ళ మనసులు ఉరకలు వేసాయి_ అనురాగాలు సరాగాలు పాడాయి. తీయనికలలుకంటూ_ఆమెనే పెళ్ళిచేసుకోవాలని నిశ్చయించుకుని ఇంటికి వచ్చాడు. అప్పుడే పార్వతమ్మ పురోహితునితోసహా బయలుదేరింది సవతితల్లి పెంపకంలో ప్రతిక్షణం నరకయాతన చెందుతున్న_ ఆ పల్లెటూరి శాంతనే_ఆ సహనమూర్తినే తన కోడలుగా చేసుకోవాలని ధైర్యంగా ముహూర్తం కూడా పెట్టింది.

తనకు నిర్ణయించింది_తమ ప్రేమించిన శాంతేనని తెలియని రాజు తన తల్లి మరో అమ్మాయితో పెళ్ళి చెయ్యబోతూవుందని. యీ అపాయం నుంచి కాపాడమని తండ్రిని అర్ధించాడు. పెళ్ళి సమయానికి నువ్వు ముఖం చాటేస్తే. ఎప్పుడూ పెళ్ళిపెళ్ళోయని గోలచేసే చిన్నకొడుకు శంకర్‌కిచ్చి పెళ్ళి చేద్దామని లాయరు ఉచిత సలహా ఇచ్చాడు. యీ మాటలు చాటునుంచి విన్న శంకర్ తాను ముందే జాగ్రత్తపడి ఇల్లు వదలి తాను క్రితమే ప్రేమించిన బాల అనే అమ్మాయిని తల్లిదండ్రులకు తెలియకుండానే పెళ్ళి చేసేసుకున్నాడు.

4

పెళ్ళిసమయం దగ్గరపడింది. పెళ్ళివారితో పందిరి నిండిపోయింది. ఇంతలో రాజు ఇంట్లో లేడన్న విషయం గప్‌మంది. అంతా ఆందోళన చెందారు. "నా బిడ్డ బ్రతుకు గంగపాలు" చెయ్యొద్దని శాంత తండ్రి–లాయరు చేతులు పట్టుకున్నాడు. సవతితల్లి, తన పీడ విరగడవడం లేదని అరుపులు ప్రారంభించింది. తన సలహా ఎంత అల్లరిపాలుచేసిందో లాయరుకు అప్పుడే తెలిసివచ్చింది. శంకర్ కొరకు చూసాడు. లాభం లేకపోయింది. తన పరువు నిలుపుకోడానికి, తాను పెంచి చదివించిన యువకుడు ఎలక్ట్రిక్ ఇంజనీర్‌కి శాంతతో అదే ముహూర్తాన పెళ్ళి చేసాడు.

మంగళసూత్రం కట్టిన పరాయిపురుషుణ్ణి చూడగానే పెళ్ళిపీటలమీద శాంత స్పృహతప్పింది. అంతా సేదదీర్చారు. ఆ రాత్రి శోభనపు గదిలో – ఆమె ఆత్మహత్య చేసుకోబోయింది. పెళ్ళాడిన ఇంజనీర్ ఆ ప్రయత్నాన్ని వారించాడు. శాంత అంతర్యాన్ని అర్థం చేసుకున్నాడు. "మనది పేరు కోసమే పెళ్ళి. ఏనాటికైనా రాజునిచ్చి నీకు పెళ్ళి చేస్తాను" అని వాగ్దానం చేసాడు. అతని విశాల భావసంపత్తికి ఆమె చకితురాలైంది. అంతలోనే– లైట్లన్నీ ఆరిపోయాయి ఇల్లంతా చీకటైంది. అతను ఎలక్ట్రిక్ ఇంజనీర్ కావడంవల్ల, ఆ చీకటిని భరించలేక బేటరీ లైటుతో క్రిందకు దిగాడు. బాక్సు తెరచి ఫ్యూజు తీయబోతూ వుండగా అతను ఊహించలేని స్థితిలో షాక్ తగిలి వెంటనే మరణించాడు: పైనుంచి యీ దృశ్యం చూసిన శాంత కెవ్వుమంది! ఆమె కుంకుమరేఖ కరిగిపోయింది.

రాజు ఇంటికి తిరిగి వస్తాడా?

కమల ఆశలు నెరవేరతాయా?

దిక్కుమాలిన శాంతను చూసిన రాజు ఏంచేస్తాడు?

—వీటికి జవాబులు...

వెండితెరే ఇస్తుంది!

—★—

★ పాటలు ★

పాట—1

రచన : కొసరాజు　　　　　　　　పాడినది : సుశీల & పార్టీ

శాంత-స్నేహితురాండ్ర బృందగానం

శాంత : ఒక్క-మాట నిన్ను నే నడగనా?

స్నేహి : అడుగు

శాంత : అడగనా-అడగనా?

స్నేహి : అడుగు

శాంత : అడగనా, అడగనా, అనుకొన్నది నిజమేనా ॥ఒక్క॥

కొమ్మమీద కోయిలమ్మ కూయుచున్నది... ॥కొమ్మ॥

కొసరి, కొసరి పైరుగాలి విసురుచున్నది ॥మన॥

మనసు బెదురుచున్నది ॥మన॥

మాట తోచకున్నది

ఎందుకే-ఎందుకే-ఎందుకో?

స్నేహి : ఎందుకా ఆపలేని తాండమేదో రగులుచున్నది

కాదు-అందని అనురాగమేమో లాగుచున్నది

అందుకే-అందుకే-అందుకే-అందుకే!

శాంత : పరుగుతీయు మబ్బులేమో పలుకకున్న ॥పరు॥

గలగల సెలయేరులు విలువకున్నవి

తిరిగి చూడకున్నవి

తిరిగి చూడకున్న-మరలరాకున్నవి ॥ఎందు॥

స్నేహి - అందుకా? కానరాని ప్రియునికొరకు వెదకుచున్నది

కాదులే, కాదులే కానరాని ప్రియునికొరకు

వెదకుచున్నది ॥అందు॥

శాంత : ఒక్క-మాట నిన్ను నేనడగనా? ॥ఒక్క॥

స్నేహి : అడుగు

శాంత : అడగనా, అడగనా అనుకున్నది నిజమేనా ॥అడ॥

॥పద్దే॥

పక్కనున్న గులాబీలు నవ్వసాగెను
సిగ్గు తొలగసాగెను
సిగ్గు తొలగసాగెనె-సిగ్గు తీరసాగెనె ॥ఎందు॥
ఎందుకే అనుకున్నది నిజమేసని తెలిపోయెనె
తలుచుకున్నది ఇపుడే తేలిపోయెనె ॥అందు॥
ఒక్కమాట విన్ను నేనడగనా॥

పాట—2

రచన : దాశరథి పాడినది : పి.బి. శ్రీనివాస్ & యస్. జాన'

రాజు_శాంత యుగళగీతి

రాజు : అందాల చిన్నదాన్ని చూడాలి
శాంత : ఎక్కడ
రాజు : ఎక్కడ-ఇంకెక్కడ-ఇక్కడే
శాంత : రంగైన చిన్నవాణ్ణి చూసాను
రాజు : ఎక్కడ
శాంత : ఎక్కడ-ఇంకెక్కడ, ఇక్కడే
రాజు : నిదురలేని కన్నులది
నిగనిగలాడే వన్నెలది
వున్నదీ ఎక్కడ వున్నదీ ఎక్కడ ॥నిదు॥
ఎవరికోసమో రేయి పవలు ఎదురు
చూసిన చిన్నది-వున్నదీ ఎక్కడ
ఎక్కడ, ఇంకెక్కడ, ఇక్కడే
శాంత : మనసు దోచిన చినవాడే
చిలిపి కన్నుల చెలికాడే
ఎక్కడ...ఎక్కడ వున్నదీ-ఎక్కడ
ఓ...ఓ...ఓ...ఓహో...— ॥మనసు॥
ఓ అంటే ఓహో అంటే పరుగున వచ్చే చిన్నవాడే
పరుగునవచ్చే చిన్నవాడు ఎక్కడ ॥ఎక్కడ॥

రాజు : అందాల చిన్నదాన్ని చూసాను-ఎక్కడ
ఎక్కడ, ఇంకెక్కడ, ఇక్కడే
హంస నడకలా అమ్మాయి
నా కన్నులకెంతో విందోయీ
ఎక్కడ, ఎక్కడ, చిన్నది ఎక్కడ
శాంత : కొంటెచూపుల కుర్రాడు
నా మనసుకు ఎంతో నచ్చాడు
ఎక్కడ, ఎక్కడా-ఎక్కడ వున్నది ఎక్కడ
రాజు : ఎవరి మనసులో ఎవరున్నారు
ఎవరిని ఎవరు వెదికేరు-ఎక్కడ
ఎక్కడ, ఇంకెక్కడ, ఇక్కడే ॥ఎక్కడ॥

పాట—3

రచన : కొసరాజు పాడినది : జయదేవ్, వసంత & పార్టీ

రాజు_యువతుల బృందగానం

రాజు : చూసారా...ఎవరైనా చూసారా
నా కన్నుల మెరిసేదాన్ని-ఎక్కడైనా చూసారా
చూసారా ఎవరైనా-చూసారా ॥నా కన్ను॥
పసందైన చిన్నదాన్ని-బంగారపు వన్నెదాన్ని
సింగారం చిందులాడేదాన్ని
ఓ అన్నలార...ఓ బొమ్మలారా... ॥చూసారా॥
యువ: ఒప్పులకుప్పా-వయ్యారిభామా
వరాలమూటా...ఇదియేనా ॥ఒప్పు॥
సిరిసిరి మువ్వల-చిలిచిలి నవ్వులు
చిలకల కొలికి ఇదియేనా ॥చిల॥
రాజు : ఊహూఁ...ఇదేమి ఒప్పులకుప్ప
ఇదేమి చిలకలకొలికి-తీర్చిదిద్దిన పోతపోసిన
దేవకన్య ఇది కాదండి-ఆదేవకన్నె ఇదికాదండిచూ॥సా॥

యువ: ఆ...ఆ...ఆ...చందమామతో పందెమువేసే
చక్కనిచుక్క ఇదియేనా-ఇదియేనా
కనుసైగలతో గారడిచేసే
గులాబిమొగ్గ ఇదియేనా ఓ...ఇదియేనా
రాజు : అయ్యో...ఇదేమి చక్కనిచుక్క
ఇదేమి గులాబిమొగ్గ
మిలమిల మెరిసే వన్నెలు కురిసే మిఠారి
ఇక్కడాలేదండి-అమితారి కానేకాదండి ॥చూసా॥
యువ: ముచ్చటలాడి టోపీవేసే
ముద్దులగుమ్మ ఇదియేనా ॥ము॥
చెంగుచెంగునా అంగలువేసే
రంగుల బొమ్మ ఇదియేనా ॥ము॥
రాజు : ఛి...ఛీ...ఇదేమి ముద్దులబొమ్మ-ఇదేమిరబ్బరుబొమ్మ
తీయతీయని తేనెమాటలు పూరించేదిదికాదండి
నన్నుడికించేదిది కాదండి ॥చూసా॥

పాట—4

రచన : దాశరథి పాడినది : జిక్కి

కమల నాట్యం

ఓ...ఓహో...హూ...ఉహూ
నా మనసు నవ్వేనేలా
నావలపు పొంగేనేలా ॥నామన॥
ఈవింత పులకరింతలేలా
నీవైన తెలియజెప్పగలవా ॥నామన॥
నా మనసు నవ్వేనేల
నా వలపు పొంగేనేలా
ఈ వింతవింత పులకరింతలేలా
నీవైనా తెలియజెప్పగలవా ॥నామన॥

చిన్ననాటి చెలిమి-ఆ చెలిమిలోని బలిమి

నన్ను మరీమరీ కవ్వించి-ఆశ కొలిపి కవ్వించెనేలా ॥చిన్న॥

పదేపదే కోరికలు ఊరించెనేలా

ఈ జగమే నందనమై నాకు తోచెనేలా ॥నీవైనా॥

ఎడారిలో గులాబీలు ఎగసివచ్చెనేల

ముళ్ళకాడ మల్లెలుగా మురిసిపోయెనేలా ॥ఎడా॥

విడిపోయిన రెండు నదులు కలుసుకున్న వేళ

తీయని సన్నాయి పాట దిశలు నిండెనేలా

నీవైనా తెలియజెప్పగలవా ॥నామన॥

పాట—౬

రచన : కొసరాజు — పాడినవారు : యస్. జానకి-పి. బి. శ్రీనివాస్

హాస్య యుగళగీతి

బాల : బలే బలే పోసుకోలు బావయ్యో-చిట్టిబావయ్యో
ఇంక టక్కు- టిక్కు- కట్టిపెట్టి రావయ్యో
ముద్దుల బావయ్యో—ముద్దుల బావయ్యో
బీచికి పోదామంటే ఒప్పుకోరు
సినిమా చూడమని చెప్పరు
కలిసిమెలిసి వుంటే ఓర్వరు
పేరుకు పెద్దలు-తెలియని మొద్దులు
ఎన్నడూ మారవు వీరి బుద్ధులు

శంకర్: బలేబలే వగలమారి బాలమ్మా-జోరుబాలమా
ఇల్లాగరా,గలాగేల చేతువేలమ్మా
పెద్దల తూలనాడవచ్చునా
లోకం నిన్నుచూసిమెచ్చునా ॥లో॥
మనలో మనకు రద్దీకూడునా
రోజులు జరిగితే—మోజులు పెరిగితే
ప్రేమకు అడ్డుగోడలుండునా ॥బలే॥

బాల : ముద్దుల బావయ్యా-ముద్దుల బావయ్యా
పెళ్ళయిన బ్రహ్మచారి బావయ్యా
ప్రేమంత తీరిపోయె పోవయ్యా
నీతిగీతి నీకు లేవయ్యో
మాటలకేమిలే-కోటలు దాటులే
దాగుడుమూతలు కట్టిపోవయ్యో
శంకర్: ఊరకే విసురుకోకుము వేలనే
తొందరపాటు ఇంక చాలునే
ఇప్పుడు సమయం తోడై వచ్చెనే
చింతలు మానేను
ఆశలు మల్లెపూలు పూసెను ॥బలే॥

పాట—6

రచన: శ్రీశ్రీ పాడినది: పి. బి. శ్రీనివాస్

ఇది చీకటి జీవితం-శిథిలమైన జీవితం
ఇది చీకటైన జీవితం-శిథిలమైన జీవనం
విధియైనా మన్నించదు
విలువలేని శాసనం ॥ఇది॥
శిలయైనా-నా చెలియే
చిరునగవులలో చిందించును ॥శిల॥
కదిలే చెలిసోయగం-కన్నీటికి కారణం ॥ఇది॥
బలియైనా-బలిమైనా-నరుడైనా
అవనియందు జన్మించదు
పొరపాటుకు ప్రతిఫలం-పరితాపమే ప్రతిదినం ॥ఇది॥
నిజమైనా-కలయైనా-ఈ జనమందు విహరించును
మధువైనా విషమై యీ మానవులను కబళించును
బ్రతుకే ఒక శోధన-మిగిలేదే ఒక వేదన ॥ఇది॥

— ❀ —

★ సాంకేతిక నిపుణులు ★

ఛాయాగ్రహణం :	—	సత్యం
సహాయకులు :	—	యం. జి. ఆర్. మణి
		యం. యస్. నాగరాజ్, పి. కృష్ణన్
సంగీత సహాదర్శకుడు :	—	బాబూరావు
డాన్స్ డైరక్షన్ :	—	రెడ్డి, రాజ్‌కుమార్
అ యోగ్రఫీ :	—	ఇ. ఐ. జీవా
సహాయకులు :	—	కె. యస్. షణ్ముగం, యస్. రామ
		చంద్రన్, సౌందర్ రాజన్ వెంకటేశన్
ఆర్ట్ :	—	కె. పి. ముత్తు
సహాయకులు :	—	యస్. ఆర్. భూపతి
ఎడిటింగ్ :	—	వి. యస్. రఘుపతి
సహాయకులు :	—	టి. రాజశేఖరన్
మేకప్ :	—	పీతాంబరం, భద్రయ్య, వీరరాజు,
		పద్మనాభం
ఎలక్ట్రిషియన్ :	—	టి. ఎ. కుప్పుస్వామి
		యం. గోవిందసామి
కాస్ట్యూమ్స్ :	—	పి. యస్. మాణిక్యం
ప్రొడక్షన్ కంట్రోలర్ :	—	యం. కె. ఆర్. నాయర్
ఆఫీస్ ఇన్‌ఛార్జి :	—	యస్. కామాక్షి, యల్. వేలాయుధం
		యస్. వెంకటేశన్
స్టిల్స్ :	—	ఆర్. యస్. నగరాజారావు
పబ్లిసిటీ :	—	హాలీస్
ప్రొజక్షనిస్ట్స్ :	—	సత్యం
రికార్డింగ్ :	—	కె. తిరువాసగం, క్లాంగ్ & ఆర్.సి.ఎ.
		ఎక్విప్‌మెంట్
ప్రాసెసింగ్ :	—	సి. కన్నప్పన్
పర్యవేక్షణ :	—	శార్దూల్‌సింగ్ నేదీ
సహాయకులు :	—	పంచాపికేశన్
లేబరేటరీ :	—	ఎ.వి.యం. స్టూడియో లేబరేటరీ
అసోసియేట్ డైరక్టర్స్ :	—	యస్. [illegible]. వెంకట్రామన్-గౌతమ్

Negative Rights Controlled by :

East India Film Co., Pte. Ltd.

అరుణాచలం స్టూడియోస్

మంగళసూత్రం

నిర్మాత. దర్శకుడు. ఏ.కె.వేలన్
సంగీతం. టి.చలపతిరావు

ఆంధ్ర. సైడ్స్
ఆల్ఇండియా
.రిలీజ్

